ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 13.07.2025 సమయం 13.10 గంటలు

**ముఖ్యాంశాలు**

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు.
2. స్వంత భవనాలు లేని బీసీ సంక్షేమ వసతి గృహాలు, మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలకు స్థల సేకరణ చేస్తే, భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
3. ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు ఈ తెల్లవారుజామున హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు.ఆయన వయస్సు 83 సంవత్సరాలు.
4. సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఈరోజు బోనాల జాతర ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తో సహా పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

…………………………………………………

**KOTA SRINIVASA RAO: (H)**

ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు ఈ తెల్లవారుజామున హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ ప్రయాణంలో కోట శ్రీనివాసరావు సుమారు 750 కి పైగా చిత్రాలలో విలక్షణ పాత్రలు పోషించారు. తెలుగు సహా, తమిళం, హిందీ, కన్నడ చిత్రాల్లో నటించారు. తొమ్మిది నంది పురస్కారాలు అందుకున్నారు.

1999 నుంచి 2004 వరకు విజయవాడ తూర్పు నియోజకర్గ ఎమ్మెల్యేగా పనిచేశారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు సీతక్క, రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ విప్ శ్రీనివాస్, పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. కోట శ్రీనివాసరావు మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు అని వారు పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు మరణ వార్త తెలిసిన వెంటనే ఈ ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఆయన అభిమానులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు హైదరాబాద్ లోని ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పిస్తున్నారు.

–Rajana Siricilla, Hyd., Sanga Reddy, Nalgonda PTCs

**MAHANKALI BONALU: (H)**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి తెల్లవారుజామునే మహా మంగళ హారతి ఇచ్చారు. అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క తదితరులు దర్శించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా 6 క్యూలైన్లు ఏర్పాటు చేశారు. మహంకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈరోజు బోనాలు, ఫలహారబండ్ల ఊరేగింపు, రేపు రంగం, అంబారీపై అమ్మవారి ఊరేగింపు ఉంటాయి. ఆలయ పరిసరాల్లో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

Desk

**యాడ్ బోనాలు – రాజన్న సిరిసిల్లా .**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల ,వేములవాడ, బోయినపల్లి,చందుర్తి,రుద్రంగి, ఇల్లంతకుంట, మండలాల్లోని పలు గ్రామాల్లో ఈరోజు బోనాల పండుగ నిర్వహిస్తున్నారు.. మహిళలు భక్తి

శ్రద్ధలతో బోనం ఎత్తుకుని , డప్పు చప్పులతో ఆలయాలకు తరలి వెళ్లి అమ్మవారికి సమర్పిస్తున్నారు. గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది.

**జిల్లాలు...బోనాలు...ఆసిఫాబాద్ :**

ఆషాడ మాస బోనాల సందర్భంగా వివిధ జిల్లాలలో బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజలు ఉదయం నుండి జిల్లా కేంద్రంలోని పోచమ్మ, మైసమ్మ లాంటి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పిస్తున్నారు..బోనాల పండుగ తో జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్ తో పాటు పలుకాలనీల్లో సందడి నెలకొంది.

పిటిసి

**అగ్ని ప్రమాదం.....**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోనీ ఎన్విరో వేస్ట్ మేనేజ్మెంట్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగింది. ఆస్పత్రిలోని ప్లాస్టిక్ వ్యర్థాలను ఎన్విరో వేస్ట్ మేనేజ్మెంట్ పరిశ్రమ రీసైకిలింగ్ చేస్తుంది. ఈ ప్రమాదంతో పరిశ్రమ పరిసరాల్లో దట్టమైన పొగ అలుముకుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పుతున్నారు. –పిటిసి సంగారెడ్డి

**పీడీ యాక్ట్**

నకిలీ విత్తనాలు సరఫరా చేస్తూ మూడు నెలల క్రితం,ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడ్డ ప్రధాన నిందితుడు గోరంట్ల సురేష్ బాబు పై పిడి ఆక్ట్ అమలు చేసినట్టు జిల్లా ఎస్పీ కాంతిలాల్ తెలిపారు. జిల్లాలో ప్రజలను మోసాల గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని జిల్లా ఎస్.పి తెలిపారు.. –పిటిసి, ఆసిఫాబాద్

**భద్రాచలం నీటిమట్టం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా తగ్గుతోంది. ప్రస్తుతం 37 అడుగుల మేర గోదావరి ప్రవహిస్తోంది. నిన్న సాయంత్రం 41.3 అడుగులు ఉండగా, ఆ తర్వాత నుంచి తగ్గుముఖం పట్టింది. ఎగువన వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పాటు ప్రాజెక్టుల

నుంచి అవుట్ ఫ్లో కూడా తగ్గడంతో గోదావరికి వరద ఉధృతి తగ్గింది. ప్రస్తుతం సుమారు 6 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

-పిటిసి, భద్రాచలం

విప్ :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఈరోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించారు. పట్టణంలోని రహదారులు, కాలనీలలో చేపట్టిన పలు, నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి అధికారులకు తగిన సూచనలు చేశారు.

-పిటిసి, యాదాద్రి భువనగిరి

**రేషన్ కార్డులు.....(H)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. ఆహార భద్రతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రెండో దశలో రేపు3 లక్షల 58 వేలకు పైగా కొత్త రేషన్ కార్డుల ను జారీ చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభలో రెండో దశ కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీ, పాత కార్డులలో అదనపు పేర్ల చేర్పు రాష్ట్రప్రభుత్వంపై ఏడాదికి ఒక వెయ్యి 150 కోట్ల రూపాయల భారం పడుతుందని మంత్రి తెలిపారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ నరసింహా తో కలిసి ఆయన పరిశీలించారు.

డెస్క్, పిటిసి నల్లగొండ

**BC Hostels-Nalgonda (H)**

స్వంత భవనాలు లేని, బీసీ సంక్షేమ వసతిగృహాలు, మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలకు స్థల సేకరణ చేస్తే, భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిన్న సాయంత్రం నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్ల భవనాల నిర్మాణానికి జిల్లాల వారీగా స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నల్గొండ జిల్లాలో 32 బి సి సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఉండగా సుమారు 30 అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి., వీటన్నిటికి పక్కా భవనాలు నిర్మించేందుకు వెంటనే స్థలాలు ఎంపికచేసి ప్రతిపాదనలు పంపించాలని ఆయన సూచించారు.

-పిటిసి, నల్లగొండ

**Swachha Sarvekshan-Krmnr**

కరీంనగర్ జిల్లా లో అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రతినిధులు గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నారు.మానకొండూరు మండలం లోని పచ్చునూరు, కొండపల్కల గ్రామాలలో పారిశుధ్య పరిస్థితిని మెరుగు పర్చేందుకు ఈ సర్వే చేస్తున్నారు.

-పిటిసి, కరీంనగర్

**ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు..**

ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలను తీసుకొచ్చేలా కృషి చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అదనపు గదులను, సింగంపేట గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంగన్ వాడి భవనాన్ని ఈ రోజు మంత్రి ప్రారంభించారు.

-పిటిసి, వనపర్తి

**ఖమ్మం – పామాయల్ :**

రైతుసంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు సత్తుపల్లి మండలంలో పామాయిల్ తోటలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పామాయిల్ సాగుకు రాష్ట్రంలో 20లక్షల ఎకరాలు అనువుగా ఉన్నాయన్నారు. పక్కసాగులో లాభాలు అధికంగా ఉంటాయని, 60 సంవత్సరాల పాటు దిగుబడి వస్తుందని కూడా మంత్రి తెలిపారు.

PTC, khammam

**మంచిర్యాలో మంత్రులు**

మంచిర్యాల జిల్లాలో ఈ రోజు మధ్యాహ్నం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ,రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహాలు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.. లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రులు ప్రారంభించారు.

పిటిసీ, మంచిర్యాల జిల్లా....

**శాంతిభద్రతలు:**

గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే, శాంతిభద్రతల పరిరక్షణ ముఖ్యమని, ఇందుకు పోలీస్ శాఖ ప్రభుత్వం పటిష్టం చర్యలు తీసుకుంటున్నట్టు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీ గీతే తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో నూతన పోలీస్టేషన్ భవన నిర్మాణానికి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి, జిల్లా ఎస్పీ భూమిపూజ చేశారు..

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం.. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.